సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: యలమంచిలి ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన అచ్యుతాపురం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే రమణ మూర్తిరాజు, మాజీ డీసీసీబీ చైర్మెన్ యు.సుకుమార వర్మ కేక్ కటింగ్ చేశారు. సర్పంచ్ కూండ్రపు విమలా నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేసారు. వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రావికమతం: ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి పండుగలా నిర్వహించడం చరిత్రలో నిలిచిపోనుందని అనకాపల్లి ఎంపీ బీశెట్టి సత్యవతి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. మత్సవానిపాలెం గ్రామంలో అట్టహాసంగా నిర్వహించిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకల్లో వారు పాల్గొని కేక్ కట్ చేసి ఆనందంగా ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. మహిళలకు పట్టాలందించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ మలిచెట్ల గణేష్, ఎంపీటీసీ లోవరాజు, ఎంపీపీ పైల రాజు, వైసీపీ మండల నాయకులు కె.జగన్నాధరావు, శీలం శంకరరావు, వైస్ ఎంపీపీ రమణ, భవాని ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ రాజాన నర్సింహాలు, ఫ్లోర్ లీడర్ రమణబాబు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బంటు సన్యాసినాయుడు, పందల దేవా పాల్గొన్నారు.

మధురవాడ: అన్ని దానాలలో ప్రాణాలు రక్షించగల విశిష్ట దానం రక్తదానం అని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్ట శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పోతిన హనుమంతరావు ఆధ్వర్యంలో మారికవలస కళ్యాణ మండపంలో రోటరీ క్లబ్ పోర్ట్ సిటీ, లైఫ్ స్టోర్‌ల సంయుక్త బ్లడ్ బ్యాంకుల వారి సహకారంతో గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. 7వ వార్డు మహిళా అధ్యక్షురాలు చెరుకూరి రజని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాలరాజు, ఐదు, ఏడు వార్డుల పార్టీ అధ్యక్షులు పోతిన హనుమంతరావు, పోతిన శ్రీనివాసరావు, నాయకులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, సింహాచలం దేవస్థానం సభ్యులు పిల్లా సూరిబాబు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు జెవిన్ రెడ్డి, మహిళా నాయకులు చేకూరి రజిని, వరలక్ష్మి పాల్గొన్నారు.

పద్మనాభం: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు కార్యక్రమం మండల ప్రాంగణంలో అట్టహాసంగా ఘనంగా జరిపారు. భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకొని రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా 60 మంది దాతలు రక్తదానం చేశారు. ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు 17 సంక్షేమ పథకాల లబ్ధిదారుల మధ్య కేకు కట్ చేసి ఆనందాన్ని మరింత రెట్టింపు చేశారు. తర్వాత ముగ్గుల పోటీల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు వచ్చిన వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. స్వయం సహాయ గ్రూపులు వారికి జాతీయస్థాయి ద్వితీయ స్థానం దక్కినందుకు షీల్డ్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గిరిబాబు, ఎంపీపీ రాంబాబు, వైసీపీ ప్రధాన కార్యదర్శి అమజూరి అప్పారావు, నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులను తరిమికొడదాం

సీపీఐ అనకాపల్లి, అల్లూరి జిల్లాల కార్యదర్శులు బాలేపల్లి, పొట్టిక

విశాలాంధ్ర - కొయ్యూరు: గిరిజన హక్కులు చట్టాలను కాలరాసే కార్పొరేట్ శక్తులను మన్యం నుండి తరిమి కొడదామని సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండలంలోని చింతలపూడి గ్రామంలో పార్టీ సీనియర్ నేత గుమ్మా రాంబాబు అధ్యక్షతన సిపిఐ ముఖ్య కార్యకర్తల మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన బాలేపల్లి వెంకటరమణ, పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ అల్లూరి జిల్లా చింతపల్లి, కొయ్యూరు మండలాల సరిహద్దు ఎర్రవరం గ్రామంలో నిర్మించ తలపెట్టిన హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తోందన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల గిరిజనుల మనుగడకు ముప్పు వాటిల్లడమే కాకుండా 32 గ్రామాల ప్రజలు నిరాశ్రయులు అవుతారని వేలాది ఎకరాల పంట భూమి ముంపునకు గురవుతుందని ఆరోపించారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి పూనుకున్నాయని ధ్వజమెత్తారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల గిరిజన హక్కులు చట్టాలు హరించ బడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం జరగనివ్వబోమని అన్నారు. పార్టీ 97వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 26న గ్రామ గ్రామాన జెండాను ఆవిష్కరించాలని పార్టీ నేతలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు, మాజీ మండల ఉపాధ్యక్షుడు దివాణం, మాజీ సర్పంచ్ రాజు నేతలు కనకరాజు, నాగరాజు మాదల సత్యనారాయణ నానాజీ సతీష్ తదితర పలువురు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యా బోధనే ప్రభుత్వ సంకల్పం

మంత్రి అమర్నాథ్

విశాలాంధ్ర - అనకాపల్లి: కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలన్న కృతనిశ్చయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేసే కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా అనకాపల్లిలోని జీవీఎంసీ టౌన్ గర్ల్స్ హైస్కూల్లో విద్యార్థులకు మంత్రి అమర్నాథ్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది విద్యార్థులకు ట్యాబులు అందజేస్తున్నారని చెప్పారు. ఒక్కో ట్యాబ్ ఖరీదు 15వేల రూపాయలు ఉంటు ందని, అందులో బై జూస్ స్టడీ మెటీరియల్‌ను పొందుపరిచేందుకు మరో 25 వేల రూపాయలు చొప్పున ఖర్చవుతుందని వెరసి ప్రతి విద్యార్థికి 40 వేల రూపాయలు విలువైన ట్యాబ్‌లను అందిం చినట్టు అవుతుందని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 650 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొర్లి సూరిబాబు, కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మి, వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, యువజన విభాగం నాయకులు జాజుల రమేష, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

విశాలాంధ్ర - కోటవురట్ల: బాల్య వివాహల నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అన్నారు. బుధవారం ఆమె మండలంలో పర్యటించారు. తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రకాల రికార్డులను పరిశీలించి పలు పథకాల అమలపై ఆరా తీశారు. అనంతరం మండల పరిషత్ సమావేశ మందిరంలో అధికారులు, బాలికలతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాలికల వికాసానికి పాటుపడుతూ బాల్య వివాహాలు నిర్మూలనలో అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, తహసిల్దార్ జానకమ్మ, హౌసింగ్ ఏఈ జగదీశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ కరుణ, పంచాయతీరాజ్ జేఈ వర్మ, ఉప తహసిల్దార్ సోమశేఖర్, ఐ సి డి ఎస్ పి ఓ సుజాత, జడ్పీటీసి ఉమాదేవి, వివిధ శాఖల అధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

విశాలాంధ్ర-మునగపాక: రక్తదానం చేయడం వల్ల మనుషుల ప్రాణాలు కాపాడవచ్చునని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ అన్నారు. మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం ఉత్తమైనదని అన్నారు. రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో యువత పాల్గొనడాన్ని ఆయన స్వాగతించారు. రక్తదానం చేసే దాతలను ఆయన అభినందించారు. రక్త సేకరణ సంస్థ ఏర్పాటు చేసిన సర్టిఫికెట్లను ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. వైసీపీ ప్రజాప్రతినిధులు నాయకులు బొడ్డేడ ప్రసాద్ మిత్రమండలి తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల పార్టీ సీపీఐ

విశాలాంధ్ర - కె.కోటపాడు: పేద మధ్యతరగతి, విద్యార్థి, దళిత, యువజన, మహిళల కోసం సి.పి.ఐ పార్టీ ఎన్నో పోరాటాలు చేసిందని మండల సీపీఐ కార్యదర్శి గొర్లె దేముడు బాబు అన్నారు. బుధవారం మర్రి వలస గ్రామంలో సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు పొంతపల్లి రామారావు జెండా ఎగరవేశారు. ఈనెల 26వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో సిపిఐ వ్యవస్థాపక దినోత్సవాలు జరుపుకుంటూ జెండాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి మండల కార్యదర్శి ఇల్లాకు రాము, సీమ సిరి రామనాయుడు, రెడ్డి అప్పలనాయుడు, చప్ప కోటి, సీముసురు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ: శ్రమజీవులపై ఆర్థిక భారాలు వేసే ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు జి.వామనమూర్తి అన్నారు. సిపిఐ 98 వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఉదయం 8:30 కి కేఆర్ఎం కాలనీలో సిపిఐ ఎర్రజెండాను కె నూకరాజు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో వామనమూర్తి మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, దున్నే వారికే భూమిపై హక్కు కల్పించాలని 1925 డిసెంబర్ 26న పంజాబ్ లో భారత కమ్యూనిస్టు పార్టీ నామకరణం చేసిన నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా ప్రజలు రైతాంగం, కార్మిక వర్గం హక్కుల సాధనకు అలుపెరగని పోరాటాలు చేసిన ఘనత సిపిఐకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రావికృష్ణ చుక్క నూకరాజు, కే నూకరత్నం, ఆర్. కన్నారావు, కేఉమామహేశ్వరరావు, పి.కృష్ణ, జి.రాము, కె అప్పల నాయుడు, నక్క మల్లేష్, తమ్మాడ చిన్నమ్మ, కేసరోజినీ తదితరులు పాల్గొన్నారు.

బోరు బావుల ఏర్పాటుకు స్థల పరిశీలన

విశాలాంధ్ర - చింతపల్లి: గిరి గ్రామాలలో తాగు నీటి ఎద్దడి నివారణకు గ్రామీణ నీటిపారుదల శాఖ ద్వారా అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని ఆ శాఖ ఏఈఈ గడుతూరి స్వర్ణలత అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గిరి గ్రామాలలో ఎక్కడ తాగునీటి సమస్య ఉంది, దానికి పరిష్కార మార్గం ఏమిటి అనే దానిపై ప్రణాళికలు రూపొందించడంతో పాటు ఎక్కడెక్కడ నీరు లభించే అవకాశాలు ఉన్నాయి అనే దానిపై దృష్టి పెట్టామన్నారు. ఇందులో భాగంగానే తాజంగి, పెదబరడ తదితర పంచాయతీల పరిధిలో బోరు బావుల నిర్మాణానికి సంబంధించి పెదబడ పంచాయతీ సర్పంచ్ సమిడి గోపాల్, ఎంపీటీసీ సభ్యుడు పీ లోవరాజులతో కలసి ఆమె స్థల పరిశీలన చేశారు.

52 జీవోను తక్షణమే రద్దు చేయాలి

విశాలాంధ్ర - సీలేరు: ప్రభుత్వం జారీ చేసిన 52 జీవోను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన తెగల కమీషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబును భారతీయ ఆదివాసుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గడుతూరి రాం గోపాల్ కోరారు. బోయ వాల్మీకి వెనుకబడిన తరగతులకు చెందిన కులాలను, బెంతొ ఒరియా కులాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజన తెగల జాబితాలోకి కలవడానికి గల అవకాశాలు పరిశీలించడానికి నియమించిన శామ్యూల్ ఆనంద్ కుమార్ ఏకసభ్య కమిటీని, ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 52ను తక్షణమే రద్దు చేయాలని కోరారు.

చిరు వ్యాపారస్తులకు మార్కెట్ ఏర్పాటు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ అమర్

విశాలాంధ్ర - పాడేరు: ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో పాడేరులో గల చిరు వ్యాపారస్తులకు, చేతి వృత్తుల వారికి ఫుట్ పాత్ వ్యాపారస్తులకు, తోపుడుబండ్లపై కూరగాయలు పళ్ళు బట్టలు చెప్పులు వ్యాపారాలు చేసే వారికి మార్కెట్ ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ అమర్ డిమాండ్ చేశారు. పాత బస్టాండ్ అంబేద్కర్ కూడలి వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్, కో-కన్వీనర్ జల్లి రాజబాబు, అమర్‌లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జిల్లాల విభజన అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులో రోడ్లు వెడల్పుకై, డ్రైనేజీ నిర్మాణంకై ట్రాఫిక్ అంతరాయం తొలగించాలని తదితర కారణాల వలన పోలీస్, పంచాయతీ అధికారులు వ్యాపారాలను రోడ్లపై తొలగించాలని ఆదేశాలు ఇవ్వడంతో చిరు వ్యాపారస్తులకు వ్యాపార భద్రత లేకుండా పోయిందని అన్నారు. కావున చిరు వ్యాపారస్తులకు, వీధివిక్రయదారులకు, చేతివత్తుల వారికి, వ్యాపార భద్రత, బతుకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ మండల కన్వీనర్ కో కన్వీనర్లు సిహెచ్.వరలక్ష్మి, ఎస్.వరలక్ష్మి, వసంత కుమారి, మచ్చమ్మ, లక్ష్మీ, రంభ, రుబ్బు రాము తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ.1.47 కోట్లు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి హుండీ లెక్కింపు జరిగింది. రూ 1,47 ,63,967 /- లు నగదు, బంగారం 0.150.400 గ్రాములు, వెండి 10.070 కేజీలు భక్తులు స్వామివారికి ముడుపులు మొక్కు బడుల రూపంలో సమర్పించారని పూర్తి అదనపు బాధ్యతల ఈఓ వేండ్రపు త్రినాధ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, రాంబాబు ధర్మకర్తలు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారులు రమణ మూర్తి, వై.శ్రీనివాసరావు, జంగం శ్రీనివాసరావు, పర్యవేక్షకులు ఆలయ ఉద్యోగులు, సేవకుల ఎస్పీఎఫ్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

సత్యదేవ్ హాస్పిటల్‌లో సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అనకాపల్లి: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. రాష్ట్ర భారీ పెట్టి బడులు, వాణిజ్య శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సూచనల మేరకు సత్యదేవ్ హాస్పిటల్ అధినేత డా. బొడ్డేడ లక్ష్మి నరసింహారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అవినీతి లేని పాలన చేస్తూ దేశ వ్యాప్తంగా శభాష్ అనిపించుకుంటున్న జగన్మోహన్ రెడ్డిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపులో హాస్పిటల్లో ఉన్న ఆరుగురు స్పెషలిస్ట్ వైద్యులు 150 మందికి పైగా రోగులను చూసి వారికి అవసరమైన పరీక్షలు చేసి ఏళ్ళ పైబడిన పేద ప్రజలకు ఉచిత మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనకాపల్లి వై.సి.పి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీ రామరాజు, యువజన విభాగ అధ్యక్షులు జాజుల రమేష్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, వైద్యులు డా బొడ్డేడ లక్ష్మి నరసింహారావు, రుమటాల జెస్ట్ డా. గీతాంజలి చదరం ఈ ఎన్ టి సర్జన్, డా. శ్రావణ్ పుంగల, జనరల్ ఫిజిషన్ డా. కాండ్రేగుల దివాకర్, కార్డియం అస్ట్ డా. యేసు ప్రసాద్, ల్యాపరోస్కోపిక్ సర్జన్ డా. యంత్ర ప్రదీప్ రాజ్, ఎమర్జెన్సీ ఫిజిషి యన్ డా. ధాన్య అనూష కొణతాల, ఫిజియో థెరపిస్ట్ డా.దివ్యసనమునేటి, జనరల్ ఫిజిషియన్, యువకులు బొడ్డేడ కిరణ్, విరాల సురేంద్ర, డా. బాజే షశ్రీ అలేఖ్య, రేడియం జేస్ట్‌లు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు రక్తహీనత పరీక్షలు

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: మండలంలోని కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో మంగళవారం గర్భిణీలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. సుమారు 150 మంది గర్భిణీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిణి కె.కరుణ మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రసవ సమయంలో ప్రతి ఒక్క గర్భిణీలు దగ్గరలో ఉన్న ఆసుపత్రులకు వెళ్లి సురక్షితంగా ప్రసవించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గర్భిణీలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై మురుగునీరు



విశాలాంధ్ర - భీమునిపట్నం: తగరపువలస అల్లూరి సీతారామరాజు నగర్ పార్క్, సబ్బివాని కల్లాల వద్ద హైవేకి ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్లో కాలువల మురుగునీరు రోడ్డుపైన నిలిచింది. పది రోజులు కావస్తున్నా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించడం లేదు. దీనికి ప్రధాన కారణం స్థానిక వైసీపీ నేత ఒత్తిళ్లేనని తెలుస్తుంది. మురికి నీరు రోడ్డుపైనే నిలిచిపోవడం వల్ల రోజూ అటువైపుగా ప్రయాణించే వాహనదారులు, ప్రజలు, కాలనీవాసులు ఆ నీటిలో వెళ్ళటం వల్ల అనారోగ్యం పాలవుతున్నామని మొరపెట్టు కుంటున్నా అధికారులు గానీ, స్థానిక నేతగానీ స్పందించడం లేదు. అధికారంలో ఉన్నాం కదా అని నేతలు ఏం చేసినా ప్రజలు చూస్తూ ఊరుకోరని వారికి బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని పిట్ట సురేష్ అన్నారు. సత్వరమే రోడ్డుపై నిలిచిన మురికి నీటిని తొలగిస్తూ, భవిష్యత్తులో మరల ఈ సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక వేసి అమలు చేయాలని టీడీపీ తరపున డిమాండ్ చేశారు.

అటవీ శాఖ ఆధ్వర్యంలో జగనన్న పచ్చతోరణం

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో గల బాలికల ఆశ్రమ పాఠశాల 1లో అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జగనన్న పచ్చ తోరణం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్టు ఫారెస్ట్ రేంజర్ అధికారి బి.చంద్రశేఖర్ తెలిపారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ సత్యనారాయణ చేతుల మీదుగా మొక్కలు నాటించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వచ్చదనాన్ని పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సత్యనారాయణ, ఫారెస్ట్ రేంజ్ అధికారి బి.చంద్రశేఖర్, ఎంపీడీవో కిరణ్ కుమార్, సర్పంచ్ సుభాష్ చంద్ర, ఎంపీటీసీలు, సర్పంచులు సెక్షన్ ఆఫీసర్ సిహెచ్. నారాయణ పడాల్, కార్తీక్, బీట్ ఆఫీసర్ వెంకటపతి రాజు, సాయి చరణ్, రామారావు, అనూష, టీఎంలు శివ లక్ష్మి, వైసిపి నాయకులు జగబంధు, మచ్చలింగం, రామ్మూర్తి, జయదేవ్, తిరుపతి, కొండలరావు, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ ఎక్స్ రోబో సంస్థ వితరణ

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ మండలం కన్నూరు పంచాయతీ మడకపాలెంలోని శ్రీ జువ్వమాంబ అమ్మవారి ఆలయా నికి స్మార్ట్ ఎక్స్ రోబో సంస్థ అధినేత సుంకర మోహనరావు వితరణ చేశారు. సుమారు రూ.40వేలు తన సొంత నిధులు వెచ్చించి 4 సీసీ కెమెరాలతో పాటు ఒక ఎల్ఈడి టీవీని ఆలయంలో అమర్చారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత మోహన్ రావుకు గ్రామస్థులు, పరిసర ప్రాంతాల భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ యాజమాన్యానికి అమ్మవారి దీవెనలు,ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం జిల్లా స్థాయిలో ఆనందపురం జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యాశాఖాధికారి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి విశాఖ జిల్లా కలెక్టర్ మల్లిఖార్జునరావుకి ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులు స్వాగతం పలికారు. మండలంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల 8వ తరగతి చదువుతున్న 708 విద్యార్థులకు ట్యాబ్‌లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఆలోచనతో విద్యా విధానంలో పలు సంస్కరణలు అమలు చేసి విద్యార్థులకు స్వర్ణ యుగం తీసుకొచ్చారని అన్నారు. కలెక్టర్ మల్లిఖార్జునరావు మాట్లాడుతూ విద్యా సంస్థలలో నాడు నేడు పనులు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్కూల్‌లకు దీటుగా సుందరీకరణ చేసి వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ దేవానంద రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, మండల విద్యాశాఖ అధికారి పద్మావతి, ఎంపీడీవో లవ రాజు, తహశీల్దార్ లోకవరపు రామారావు, ఎంపీపీ శారదా ప్రియాంక, జెడ్పీటీసీ కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, బోట్టా రామకృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ మణి శంకర్ నాయుడు, సర్పంచ్ చందక లక్ష్మి, హైస్కూల్ చైర్మన్ అప్పలనాయుడు, ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, మార్కెటింగ్ డైరెక్టర్ రౌతు శ్రీను, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు రౌతు శ్రీను, హెడ్ మాస్టర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సోషల్ మీడియా కన్వీనర్ స్వాతి సుధాకర్, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

హాకీ జట్టుకు కోచ్‌లుగా పట్టణ క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర - యలమంచిలి: భారత ప్రభుత్వ సంస్థ ఖేలో ఇండియా, ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వ స్పాన్సర్ హాకీ అసోసియేషన్ ఆఫ్ ఒడిశా ఆతిధ్యంతో హాకీ ఇండియాల సంయుక్త ఆధ్వర్యంలో ఒరిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌లో ఈ నెల 20 నుండి 28 వరకు జరుగబోవు ఖేలో ఇండియా అండర్ 18 మెన్ యూత్ గేమ్స్ 2022లో భారతదేశంలో 12 జట్లు మాత్రమే అర్హత సాధించాయని, అందులో హాకీ ఆంధ్రప్రదేశ్ బాలుర జట్టు కూడా అర్హత సాధించి పాల్గొననున్నదని హాకీ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ హర్ష వర్ధన్ తెలిపారు. ఈ హాకీ ఆంధ్రప్రదేశ్ జట్టులో యలమంచిలి నుండి ముగ్గురు హాకీ క్రీడాకారులు గొల్లవిల్లి ప్రసాద్, కొఠారు తేజ, బంగారి గణపతిలు, యలమంచిలి సీనియర్ హాకీ క్రీడాకారులు సాయిరాం జట్టు మేనేజర్‌గా మళ్ల రూపేష్ జట్టు కోచ్‌గా ఎంపిక అవ్వడం పట్ల స్థానిక నేతలు స్థానిక హాకీ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు. హాకీ ఆంధ్రప్రదేశ్ జట్టుకు భువనేశ్వర్ వెళ్లి రావడానికి అగు ట్రైన్ రవాణా ఖర్చులు యలమంచిలి సీనియర్ హాకీ క్రీడాకారుడు కె.సాయిరామ్ స్పాన్సర్ చేసారని హాకీ అనకాపల్లి జిల్లా ఆడహెూక్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేష్ తెలిపారు.

సచివాలయ వ్యవస్థ ద్వారా సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - జి.మాడుగుల: గ్రామపంచాయతీకి సంబంధించి గ్రామ సచివాలయాన్ని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, పాడేరు నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్బ నర్సింగరావు సంయుక్తంగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా సమస్యలను సులువుగా పరిష్కరించడానికి ఆస్కారం ఏర్పడిందని చెప్పారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా జగన్మోహన్ రెడ్డి ప్రజల వద్దకే పాలన అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కె.రాంబాబు, స్థానిక ఎంపీటీసీ ఎం.విజయకుమారి, వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్‌పర్సన్ ఎం.గాయిత్రి, ఎంపీపీ కొర్రా పద్మ, ఎన్.మత్స్య కొండం నాయుడు, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు ఎస్.రామకృష్ణ, గెమ్మెలి సర్పంచ్ ఎస్.కొండబాబు, సొలాభం సర్పంచ్ హనుమంతరావు, కె.కొడపల్లి సర్పంచ్ మాతే చిలకమ్మా, మైనారిటీ జిల్లా అధ్యక్షులు షేక్ నాగూర్ బాబు, వంజరి సర్పంచ్ కొర్రా రవి, యువజన విభాగం అధ్యక్షులు లంకెలా కళ్యాణ్, బట్టి కొండబాబు, సింగర్భ సూపర్ సర్పంచ్ మసాడి గంగరాజు, సింగర్భ సూపర్ ఎంపీటీసీ పాంగి చిట్టిబాబు, సీనియర్ నాయకులు పాంగి రామకృష్ణ, ప్రశాంత్, ఆంధ్రయ్య పండుదొర కామేశ్వరావు, కొండబాబు, శ్రీను ప్రకాష్ నాయుడు, శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు.

పిచ్చి మొక్కలు తొలగింపు

విశాలాంధ్ర - పీఎం పాలెం: నిత్యం జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు పీఎం పాలెం ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. పీఎం పాలెం క్రికెట్ స్టేడియం నుంచి కొమ్మాది జంక్షన్ వరకు ఉన్న జాతీయ రహదారిపై మొక్కలను కట్ చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు. జాతీయ రహదారి సిబ్బందికి, జీవీఎంసీ ఉద్యానవన శాఖ సిబ్బందికి ట్రాఫిక్ పోలీసులు సహకరించి రహదారిపై నడిచే పాదచారులకు క్లియర్‌గా రోడ్డు కనిపించేలా పిచ్చి మొక్కలను తొలగించి తరచూ జరిగే ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినట్లు పీఎం పాలెం ట్రాఫిక్ పోలీసులు తెలియజేశారు.

బాధితుడికి ఎమ్మెల్యే గణబాబు పరామర్శ

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 62వ వార్డు అల్లూరి సీతారామరాజు కాలనీలో నివాసం ఉంటున్న టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు గొల్ల సత్యం ఆరోగ్య పరిస్థితిపై పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.గణబాబు వైద్యులతో మాట్లాడారు. బుధవారం గొల్ల సత్యంను పరామర్శించి మెరుగైన వైద్య అందించాలని వైద్యులకు సూచించారు.

సీపీఐ పార్టీకి మైక్ సిస్టమ్ పంపిణీ చేసిన ప్రేమా స్వరూపి మినిస్ట్రీస్

విశాలాంధ్ర - పాయకరావుపేట: క్రిస్మస్ పండగను పురస్కరించుకొని చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని శ్రీరాంపురం గ్రామం వద్ద ఉన్న ప్రేమా స్వరూపి మినిస్ట్రీస్ సీపీఐ పార్టీకి రూ.6 వేలు విలువ చేసే మైక్ సిస్టన్‌ను పంపిణీ చేశారు. పాయకరావుపేటలోని ఏసీ శాఖా గ్రంథాలయానికి, కాంగ్రెస్ కార్యాలయానికి, మంగవరం నైట్ స్కూల్‌లకు మైక్ సిస్టమ్స్ పంపిణీ చేశారు. శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి జగతా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పోలవరపు అప్పలరాజు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బందుల సుబ్బలక్ష్మి, పట్టణ కార్యదర్శి యెలిసే రాజాబాబు, గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణ రావు, దాడి పెదబాబు, మినిస్ట్రీస్ పాస్టర్లు ప్రేమ దాస్, ప్రేమకుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కొబ్బరి పీచు పరిశ్రమలో అగ్నిప్రమాదం

విశాలాంధ్ర - యస్. రాయవరం: మండలంలో కొరుప్రోలు గ్రామంలో కొబ్బరి పీచు పరిశ్రమ లో అగ్నిప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళ్లితే రాయుడు కొబ్బరి పీచు పరిశ్రమ వద్ద ఒక సారిగా పొగ రావడంతో మంటలు వ్యాపించాయి. దీంతో కూలీలు అప్రమత్తం అయి యజమాని పుట్టా సుధాకర్‌కు సమాచారం అందించారు. అంతలో అగ్ని మాపకం కేంద్రకు సమాచారం వేళ్లడంతో వాహనాలు వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో కొబ్బరి పీచు కాలడం తో సుమారు 60 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని యజమాని తెలిపారు.

విద్య కోసం బడ్జెట్‌లో రూ.1.75లక్షల కోట్లు కేటాయింపు

ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

విశాలాంధ్ర - పాయకరావుపేట: విద్య కోసం బడ్జెట్‌లో రూ.1.75లక్షల కోట్లు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. ముఖ్యమంత్రి పుట్టినరోజును పురస్కరించుకొని నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబూరావు మాట్లాడుతూ కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయన్నారు. చదువుకునే విద్యార్థుల కోసం విద్యాదీవెన, విద్యా వసతి, నాడు-నేడు, విద్యా కానుక, అమ్మఒడి, గోరుముద్ద తదితర పథకాలు ప్రవేశ పెట్టారని తెలిపారు. పట్టణంలో రూ.1.50కోట్లతో నిర్మించిన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. జగన్ పుట్టినరోజును పురస్కరించుకొని స్థానిక అతిథి గృహంలో పేదలకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీ బివి సత్యవతి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి చింతలపూడి వెంకట్రామయ్య, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ ఇసరపు పార్వతి, జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, వైసీపీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, పట్టణ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, మార్కెట్ కమిటీ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాసరావు, కలిదిండి సతీష్‌రాజు, కొంతం నరేష్, కోఆప్షన్ సభ్యులు కాదా రామకృష్ణ, గారా ప్రసాద్, జగతా శ్రీను, వంగలపూడి రామారావు, దేవవరపు రాజేష్‌ఖన్నా, కోడా కోటేశ్వరరావు, పన్నీరు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

విశాలాంధ్ర -పాడేరు: విశ్వవ్యాప్తంగా జరిగే అతి పెద్ద పండుగ క్రిస్టమస్ అని జిల్లా పరిషత్ చైర్పర్సన్ జే. సుభద్ర పేర్కొన్నారు. బుధవారం స్థానిక కాఫీ గెస్ట్ హౌస్ లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిష్మస్ వేడుకలలో ముఖ అతిథిగా పాల్గొన్న చైర్పర్సన్ మాట్లాడుతూ, మనకంటూ కొత్తగా ఏర్పడిన అల్లూరి జిల్లాలో మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న క్రిష్మస్ వేడుకలలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ప్రజల పట్ల యేసు చూపిన ప్రేమ గొప్పదన్నారు. స్థానిక పాడేరు శాసన సభ్యులు కే. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, యేసు ప్రభువు జననం ఒక ఆశాకిరణమని కొనియాడారు. ఈ ప్రాంతంలో చర్చిలు అతి తక్కువ ప్రదేశంలో ఉన్నందున, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి వారికోసం, చర్చిల ఏర్పాటు, అప్రోచ్ రోడ్డు మంజూరుకు కృషి చేస్తానని ఎంఎల్ఎ తెలిపారు. ఈ సందర్భంగా బిషప్ లు డా. స్టీఫెన్, సంజయ్ కుమార్, దైవ కృప, పాస్టర్లు జాన్ ఫెడ్రిక్, బసువ, డేవిడ్ రాజు, వై.వి. రత్నం, సి.హెచ్. బుల్లయ్య, పుష్ప జోషప్ తదితరులు, ఏసు క్రీస్తు సందేశాన్ని అందజేసి, ప్రార్ధనలు చేసారు. ఈ కార్యక్రమలో ఎపి మెడికల్ కౌన్సిల్ స్థభ్యులు డా. టి. నరసింగ రావు, పలువురు జిల్లా అధికారులు, మైనారిటీ సంక్షేమ శాఖ పర్యవేక్షకులు శర్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - చింతపల్లి: విద్యార్థులు విద్యతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు బంగారు బాట అవుతుందని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వైసీపీ అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ జల్లి హలియారాణిలు స్థానిక బాలికల ఆశ్రమ వసతి గృహ పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు ఆ దంపతులు సొంత నిధులతో సమకూర్చిన బహుమతులను ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీపీ అనూష దేవి జడ్పీటిసి బాలయ్య లు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి సూర్యనారాయణ పడాల్, ఎంపీడీవో సీతయ్య, ఎంఈఓ పనసల ప్రసాద్ వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

వినియోగదారుల దినోత్సవాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పాడేరు: ఈనెల 24వ తేదీన నిర్వహించనున్న జాతీయ వినియోగదారులు దినోత్సవం విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన కార్యాలయంలో వినియోగదారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ, సివిల్ సప్లై, వైద్యారోగ్య శాఖ ,ఫుడ్ సేఫ్టీ , శాఖల ఆధ్వర్యంలో ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. వినియోగదారుల హక్కులపై పట్టణంలో ర్యాలీ నిర్వహించి వినియోగదారులను చైతన్యవంతం చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. శివప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టబ్బాయి, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బి. వేణుగోపాలరావు,తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగల దాడిలో అస్వస్థతకు గురైన గిరి మహిళ

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: తేనెటీగల దాడిలో గిరి మహిళ అస్వస్థతకు గురైన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పోతంగి పంచాయితీ పరిధిలోనున్న పనసపుట్ గ్రామానికి చెందిన ఎం.ఆనంద్, జె.అప్పన్న, కె.దలిమలు బుధవారం గ్రామ సమీపంలో గల వలసే పంటకోతకు వెళ్లారు. అయితే తేనెటీగలు ఎటు నుంచి వచ్చాయో గాని వలస పంటను సేకరిస్తున్న గిరిజనులపై ఒక్కసారిగా దాడి చేశాయి. ఈ తేనెటీగల దాడిలో ఆనంద్,అప్పన్నలకు స్వల్ప గాయాలు కాగా దాలిమ (70) అనే గిరి మహిళ అస్వస్థతకు గురి అయింది. హుటాహుటిన అంబులెన్స్ ద్వారా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స నిర్వహించి పరిస్థితి విషమించడంతో అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పెట్రోల్ బంక్ ప్రారంభం

విశాలాంధ్ర - రంపచోడవరం: మండల కేంద్రాలలో జీసీసీ ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులలో క్వాలిటీ డీజిల్, పెట్రోల్ విక్రయాలు నిర్వహించడం జరుగుతుందని జీసీసీ చైర్మన్ శోభ స్వాతిరాణి పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం మండలం ఇర్లపల్లి గ్రామంలో గిరిజన కార్పొరేషన్ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న పెట్రోల్, డీజిల్ బంకు పున ప్రారంభోత్సవానికి జీసిసి చైర్మన్ శోభ స్వాతిరాణి, రంపచోడవరం శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించి డీజిల్, పెట్రోల్ మిషన్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీసిసి చైర్మన్ శోభ స్వాతి రాణి మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ద్వారా పెట్రోల్ బంకులకు సంబంధించిన సౌకర్యాలని అడ్డతీగల, రంపచోడవరం మండలం ఇర్లపల్లి గ్రామంలో పెట్రోల్ బంకులు పున:ప్రారంభం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బంధం శ్రీదేవి, జెడ్పీటీసీ పండ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు కె.బాలకృష్ణ, పండ కుమారి, లక్ష్మి పాల్గొన్నారు.

25న యాదవ సంఘ పిక్నిక్

విశాలాంధ్ర - మల్కాపురం: ఉమ్మడి విశాఖ జిల్లా యాదవుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25 ఆదివారం మధురవాడ నిర్వ హించే వనభోజన మహోత్సవానికి జిల్లా నలుమూలల నుండి యాదవులంతా తరలిరావాలని విశాఖ జిల్లా ప్రతినిధులు మరియు పారిశ్రామిక ప్రాంతా యాదవ నాయకులు పిలుపునిచ్చారు. ఈ పిక్నిక్ ద్వారా ఐక్యతను చాటాలని నాయకులు పిలుపునిచ్చారు.

మోదీ విధానాలను ఎండగడతాం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మ న్న పాలెం కూడలిలో చేపడుతున్న రిలే దీక్షలు బుధవారం 678వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో ఎస్.ఎం ఎస్ 1 విభాగానికి చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి పోరాట కమిటీ నేతలు టి.ఎస్.ఎన్, జీవి.సుబ్బయ్య, మొదల వలస వెంకట రమణ మాట్లాడుతూ లాభాల దిశగా పయనిస్తున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ లకు కట్ట బెట్టేందుకు పావులు కదపడం దుర్మార్గమన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అమ్మితే చూస్తూ ఊరుకోమని అన్నారు. త్యాగాల పలితంగా ఏర్పాటైన కర్మాగారాన్ని ఎట్టి పరిస్థితిలో ప్రైవేట్ పరం కానివ్వమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలో కొనసాగే వరకు పోరాటం ఆపం అన్నారు. ఇంకా ఈ దీక్షల్లో కార్మిక నేతలు ,ఉద్యోగులు పి.వి.రమణ మూర్తి ,దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఉద్యోగుల సంఘం ఆర్థికసాయం

విశాలాంధ్ర - అనంతగిరి: అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖి శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం ఆదేశానుసారం అనంతగిరి మండల సీనియర్ ఉపాధ్యాయులు కిల్లో వెంకట రావు అంత్యక్రియలకు ఖర్చులు నిమిత్తం రూ:5000/లు ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకట్రావు, అనంతగిరి మండల అధ్యక్షులు దుంబరి సన్యాసిరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సబ్బరి గురుదొర, అరుకు జోన్ జాయింట్ సెక్రటరీ జానకి రాం నాయుడు, అల్లంగి అద్దు, మూతిబోయిన సురేష్, శెట్టి రాంబాబు, నరజి మల్లేష్, పడల్, పుడిగి దేముడు, నగేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం: మాజీమంత్రి భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జగన్ మోహన రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రౌతు శ్రీను ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. ముందుగా కేక్ కట్ చేసి జన్మదినం సందర్భంగా పాలవలస పంచాయితిలో వాలీబాల్ కిట్లు, క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నాగోతి మహేష్, నాగోతి శ్రీనివాసరావు, పాలవలస రమణ, బంటుపిల్లి నాయుడు, ధనియాల సూరిబాబు, మహేష్, గోరాజన శ్రీను, బుర్లే వెంకటేష్, గౌరిరాజు, ఎగువ పాలవలస, దిగువ పాలవలస యువకులు పాల్గొన్నారు.

వాడవాడలా సీఎం జగన్

జన్మదిన వేడుకలు

విశాలాంధ్రబ్యూరో - విశాఖపట్నం:

విశాలాంధ్రబ్యూరో - విశాఖపట్నం: రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ , జీవిఎంసీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం ఆనందరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి .జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట వున్న యూనియన్ కార్యాలయం వద్ద సీఎం వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. మరో 30 ఏళ్ళు పాటు ఈ రాష్ట్రాన్ని పాలించాలన్నారు. కార్యక్రమం లో ఎర్రజీ, శ్రీను, రాజు, సత్యం పాల్గొన్నారు.

కొయ్యూరు : మండలంలోని కొండగోకిరి పంచాయతీ గుజ్జుమానుపాకలు గ్రామంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు జల్లి బాబులు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్ జడ్పిటిసి వారా నూకరాజు ఏఎంసీ చైర్ పర్సన్ కొప్పురాజులమ్మ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమణి వైస్ ఎంపీపీ వెంకటరమణ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, చీడిపాలెం సర్పంచ్ సోమన్న దొర, వైసిపి సీనియర్ నేత గాడి సత్యనారాయణ తదితర పలువురు నేతలు కేక్ కట్ చేసి సీఎం జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అప్పారావు, నేతలు సుధాకర్ వనంబాబు శేఖర్తదితర పలువురు పాల్గొన్నారు.

అరకులోయ: అధికారంలోకి వచ్చిన మూడున్నర ఏళ్లలో దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన సీఎం జగన్మోహనరెడ్డి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అరకులోయ జడ్పిటిసి శెట్టి రోషిణి అన్నారు. స్థానిక మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభ రవిబాబు వర్గ వైసిపి శ్రేణుల ఆధ్వర్యంలో బుధవారం సీఎం జగన్ జన్మదిన వేడుకల కేకు ను వైసిపి నాయకులు కట్ చేశారు. ముఖ్య అతిథులుగా స్థానిక జడ్పిటిసి శెట్టి రోషిణి ఎస్టీ కమిషన్ సభ్యులు చంపరంగి లిల్లీ, బొండ వరహాలమ్మ, దుంబ్రిగూడ ఎంఈఓ త్రినాథ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరై జగన్ నాయకత్వం వర్ధిల్లాలి జై జగన్ అంటూ నినాదాలతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి వైఎస్ఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు విజయ్ కుమార్, కె అశోక్, కొండబాబు, పాంగి పరశురాం, మాజీ ఎంపీటీసీలు ఎస్ భాస్కరరావు, సుందర్ రావు, చంద్రు బాబు, సర్పంచులు భాస్కర్ రావు, బంగా రమ్మ, రమేష్, భాగ్యవతి, ముత్యాలమ్మ,ఆయా మండల నాయకులు ధర్మ నాయుడు, నాని బాబు, రామ్ నాయుడు, అశోక్ కుమార్, వినోద్ కుమార్, చిన్నారావు, ప్రసాద్ ప్రకాష్, రఘునాథ్, కేశవరావు మత్స్యరాజు ,భీమరాజు, హెచ్‌బి అప్పలరాజు పాల్గొన్నారు.

హుకుంపేట : మండల కేంద్రంలో గల వైఎస్ఆర్ సిపి కార్యాలయం నందు బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలి వద్ద వైఎస్ఆర్, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి కార్యకర్తలు, నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఆసుపత్రి వద్ద 50 మంది రోగులకు రొట్టెలు, పాలు, పళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మత్యలింగం, ఎంపీపీ కూడా రాజుబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు విశ్వేశ్వరరావు, జిల్లా యువజన విభాగం కార్యదర్శి నైని సత్తిబాబు, పార్టీ గౌరవ అధ్యక్షులు గండేరి చిన్న సత్యం, మాజీ వైఎస్ ఎంపిపి రవి ప్రసాద్, స్థానిక సర్పంచ్ వెంకట పూర్ణిమ, సర్పంచులు సత్యవతి, బేసు, సాంబ, పార్టీ నాయకులు అనిల్, మురళి తదిరులు పాల్గొన్నారు.

ముంచింగిపుట్టు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకను పురస్కరించుకుని మండల వైసీపీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి వద్దగల స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైసిపి నాయకులు స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ఆసుపత్రిలో ఉన్న రోగులకు రొట్టెలు, ఫ్రూట్స్ పాలు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామదాసు, జగబంధు, కూడా మచేలింగం, కె.గాసిరం, వి.రమేష్, మణి, బి.దామో దరం, నర్సింగ్‌రావు, కొండలరావు పాల్గొన్నారు.

పాడేరు: సంక్షేమ సారథి, మనసున్న మహారాజు, పేదల పెన్నిధి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పాడేరులోని శాసనసభ్యులు భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహిమాన్విత గిరిజన ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ పాడేరు మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో భాగ్యలక్ష్మి, పాడేరు నియోజకవర్గ వైఎస్ఆర్పిపి పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్భ నర్సింగ రావు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేదలకు ఆసు పత్రిలో రొట్టెలు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీలేరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలు సీలేరులో బుధవారం ఘనంగా నిర్వ హించారు. ఎంపిటిపి పిల్లా సాంబమూర్తి, వైసిపి గౌరవ అధ్యక్షుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్థానిక రామాలయం సెంటర్ వద్ద జగన్ చిత్రపటం వద్ద కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు స్వర్ణలత, బలరామ్, బుజ్జి, సచివాలయ వాలంటీర్లు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దేనని వైసీపీ గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి అన్నారు. 65వ వార్డు కార్పొరేటర్ బొద్దు నరసింహ పాత్రుడు అధ్యక్షతన ముఖ్య అతిథి దేవన్ రెడ్డి కేక్ కోసి కార్యకర్తలకు తినిపించారు. అధికారంలోకి రాకముందు అభివృద్ధి, సంక్షేమం ఆమడ దూరంలో ఉన్నాయని ఈ మూడున్నరేళ్లలో చేసిన అభివృద్ధి చాల ఎక్కువ అని అన్నారు. కార్యక్రమంలో మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీనివాస్, దీఈవి అప్పారావు, ఇరోతి గణేష్, సింగంపల్లి దేముడు, లోకనాథం, మంగునాయుడు, జుత్తు లక్ష్మీ, అర్జున్, ఆర్మీ సతీష్, సుందరరావు, పెంటయ్య రెడ్డి, పెంద్ర రాజు, గండి అప్పలరాజు, ఎల్వి రమణ, ఆకుల దుర్గ, అడిగర్ల రమణ, రాంబాబు, తెప్పల అప్పారావు, దేవి, కన్నతల్లి, కల్యాణి, దుర్గ, నారాయణ మూర్తి, సత్య నారాయణ, ఓలేటి నూకరాజు, గణపతి, క్రిష్ణమూర్తి, ఆర్పీలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

విశాఖ సిటీ: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదినోత్సవం సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకులు కర్నేటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో సీ ఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు, పేదలకు బియ్యం పంపిణీ, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం రిజిస్టర్ ఆఫీస్ వద్ద భారీ కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఆంధ్ర యూనివర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి, రిజిస్టర్ కృష్ణమోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి విద్యార్థి విభాగం నాయకులు బత్తుల నిషేక్, పృధ్విహార్ కోలా, ఎం.నవీన్ దాస్, శివ, సుమంత్, జగన్, మాధవ రెడ్డి, చరణ్, బాలాజీ, సోమ శేఖర్, జలాల్, వివేక్, తేజ, శంకర్, తనోజ్, వంశీ, జై సూర్య, ఇమ్రాన్, నితేష్, పవన్, జయవర్ధన్ పాల్గొన్నారు.

యస్.రాయవరం: మండలంలోని ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కొరుప్రోలు గ్రామంలో తన క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలో మండల వైసీపీ కన్వీనర్ కొణతాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. పెనుగొల్లు, సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జెడ్పీటీసీ కాకర దేవి, ఎంపిపి కోన లోవ లక్ష్మి చేతులు మీదుగా పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ కొణతాల ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి/రూరల్: పట్టణంలో బుధవారం జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో నియోజకవర్గ శాసనసభ్యులు యూ.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు),నియోజకవర్గ పరిశీలకులు జగన్నాధం, మాజీ డిసిసిబి చైర్మన్ యూ.సుకుమార్ వర్మలు పాల్గొన్నారు. తొలుత సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా ఎంపిపి ఆధ్వర్యంలో స్థానిక గుఱ్ఱప్ప కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో 180 మందికి విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు.యలమంచిలిలో వాకర్స్ సౌలభ్యం కోసం ఏర్పాటు చేస్తున్న వాకింగ్ ట్రాక్ కి భూమి పూజ చేసి మున్సిపల్ డి ఈ వీరయ్యకి వాకింగ్ ట్రాక్ నిర్మాణానికై పలు సూచనలు చేశారు.తదుపరి గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభమై 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి...ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో ఓ సంచలనమని,దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కుమారుడిగా పరిచయమైన జగన్... తండ్రి మరణానంతరం కాంగ్రెస్?ను ఢీ కొట్టి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ముందుకు సాగటమే తెలిసిన నేతగా పేరు సంపాదించారని సీఎం 50వ పుట్టినరోజు వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అలాగే విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేయడం కూడా చాలా ఆనందకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా, జెడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము, వైసిపి పట్టణ, రూరల్ పార్టీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, కొల్లి త్రినాధ్,కౌన్సిలర్లు, సర్పంచ్ లు పార్టీ నాయకులు,పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు :

అరకులోయ:

హుకుంపేట :

ముంచింగిపుట్టు:

పాడేరు:

సీలేరు:

పెదగంట్యాడ:

విశాఖ సిటీ:

యస్.రాయవరం:

యలమంచిలి/రూరల్:

నూతన సంవత్సర వేడుకల్లో మ్యూజిక్‌కి పీపీఎల్ అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర - విశాఖపట్నం: రానున్న నూతన సంవత్సరం వేడుకలకి తగు అనుమతులు తప్పకుండా పొందాలని పీపీఎల్ అధికారులు తెలిపారు. ఈ మేరకు పీపీఎల్ ఇండియా ప్రధానాధికారి జీబీ ఆయిర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా జరిగే వేడుకల్లో ఇష్టానుసారం సంగీతాన్ని వినియోగిస్తున్నారన్నారు. దీనికి సంబంధిత అధికారుల నుంచి ఎటువంటి అనుమతులు పొందడంలేదన్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, లైసెన్స్ లేకుండా (అనుమతి లేకుండా) పీపీఎల్ సంగీతాన్ని ప్లే చేస్తూ కాపీరైట్ నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై ఇబాంబే హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందన్నారు.

డిసెంబరు 2022లో ఎలాంటి అనుమతి తీసుకోకుండా సంగీతాన్ని వాణిజ్య అవసరాల కోసం ఉపయోగిస్తున్న వ్యక్తిగత సంస్థలపై గౌరవ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందన్నారు.

ముందుస్తు అనుమతులు తీసుకోకుండా ఫోనోగ్రాఫిక్ పెర్ఫార్మెన్స్ లిమిటెడ్ కాపీరైట్ - రక్షిత సౌండ్ రికార్డింగ్లను ఉపయోగించరాదంటూ తీర్పు చెప్పిందన్నారు. హొటల్స్, రిసార్ట్స్, లాంజెస్, పబ్స్, క్లబ్స్, బార్స్ మొదలైనవారు కొత్త ఏడాది, క్రిస్మస్, ఏదైనా ఇతర ఈవెంట్లలో లేదా ఏడాది పొడవునా బహిరంగప్రదేశాల్లో ప్లే చేసే మ్యూజిక్ విషయంలో వర్తిస్తుందన్నారు.

వాణిజ్య సంస్థలు ప్రధానంగా రెండు రకాల లైసెన్సును పొందాల్సి ఉంటుందని, ఒకటి ఏడాది పొడవునా తమ ప్రాంతంలో బ్యాక్ గ్రౌండ్లో కాపీరైట్ చేసిన పాటలను ప్లే చేయడానికి. మరొకటి న్యూ ఇయర్, క్రిస్మస్, వాలెంటైన్స్ డే, హోలీ లేదా కార్పొరేట్ ఈవెంట్లలో ప్లే చేసే హక్కుల్ని తీసుకోవడమని చెప్పారు.

ఓటరు తొలగింపునకు కారణాలు సవివరంగా ఉండాలి

ఎలక్టోరల్ అబ్సర్వర్ బాబు

విశాలాంధ్ర – పాడేరు : ఓటర్ల జాబితా తయారీలో ఓటర్ల తొలగింపు ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలని, తొలగింపునకు కారణాలు సవివరంగా నమోదు చేయాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ అహ్మద్ బాబు ఆదేశించారు. బుధవారం జిల్లాకు విచ్చేసిన ఆయన కలక్టరేటు సమావేశ మందిరంలో ఓటర్ల జాబితా పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ, గత సమావేశంలో గుర్తించిన అంశాలపై తగు సూచనలు జారీచేయుట జరిగినందున, వాటి అమలు పరిశీలించటానికి సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెయ్యి మంది ఓటర్లు మించి ఉన్న పోలింగ్ బూత్ లను గుర్తించి అదనపు బూత్ ఏర్పాటుకు ప్రతిపాదించాలని అన్నారు. అసలు క్లైయిమ్‌లో లేని బూత్ పరిధిలో సంబంధిత సహాయ ఎలక్టోరల్ అధికారి మరోసారి పరిశీలించాలని సూచించారు. ఎన్నికల విధులలో ఎటు

వంటి అవకతవకలకు అవకాశం లేకుండా అత్యంత పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని, ఎన్నికల విధులను సీరియస్ గా తీసుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రానికి సంబం ధించిన వివరాలు తెలుగులో కార్యాల యములో ప్రకటించాలనన్నారు. అదే విధంగా పోలింగ్ కేంద్రం వద్ద కూడా ప్రకటించాలన్నారు. ప్రస్తుతమున్న జనాభా ఆధారంగా 18–19 సంవత్సరముల మధ్యగల కొత్త ఓటర్లను గుర్తించి నమోదు చేయాల న్నారు. దరఖాస్తులు తిరస్కరించిన కారణము సవివరంగా నమోదు చేసి ఫిర్యాదుల వెబ్ సైట్‌లో ఎన్‌విఎస్‌పి పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. బిఎల్ఓ నమోదు తర్వాత ఎఇఆర్ఓ, ఇఆర్ఓలు సూపర్ చెక్ చేయాలన్నారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డు పాస్ పోర్ట్ కన్నా విలువైనదిగా గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి దరఖాస్తు ఫారం 6, 7, 8 లు తప్పనిసరిగా భౌతికంగా ఉండాలని, వాటిని ప్రచురించటానికి గల కారణాలను డాక్యుమెంట్ జత చేయా లని అబ్జర్వర్ ఆదేశించారు. ఎంత ముఖ్యమైన పనైనా ఎన్నికల విధులకే ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. సులభంగా చేయదగ్గ వాటిని కష్టతరం చేయవద్దని సూచించారు. కలెక్టరు ఫిర్యాదు చేస్తే ఎన్నికల కమీషన్ చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో సంయుక్త కలక్టర్ (స్వీప్ నోడల్ అధికారి) జె.శివ శ్రీనివాసు, పాడేరు, రంపచోడవరం ఐటిడిఎ అధికారులు శ్రీ రోణంకి గోపాలకృష్ణ, సూరజ్ గనోరే, పాడేరు, అరకు నియోజకవర్గాల ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, సబ్ కలక్టర్ వి.అభిషేక్, రంపచోడవరం ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (జిల్లా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి) బి.దయానిధి, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి పద్మావతి పరామర్శ

విశాలాంధ్ర – నాతవరం : నాతవరం టీడీపీ కార్యకర్త సింగంపల్లి చినబాబు మూడు రోజులు క్రితం మృతి చెందాడు. ఈ మేరకు బుధవారం మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు సతీమణి పద్మావతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈమె వెంట నాతవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎడ్లబండ్ల పోటీలు

విశాలాంధ్ర – చీడికాడ : ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండలంలోని చుక్కపల్లి గ్రామంలో రాష్ట్ర స్థాయి ఎడ్లబండ్ల పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉప ముఖ్య మంత్రి బూడి ముత్యాల నాయుడు జెండా ఊపి ప్రారంభించారు గెలుపొందిన విజేతలకు ఆయన చేతన మీదగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కె.కోటపాడు జెడ్పీటీసీ ఈర్ల అనురాధ యర్ర అప్పారావు దేవానంద్ తదితరులు పాల్గొన్నారు

23న రైతు ర్యాలీని విజయవంతం చేయండి

విశాలాంధ్ర – మాకవరపాలెం : ఈనెల 23న ప్రపంచ రైతు దినోత్సవం సందర్భంగా అఖిలపక్ష నాయకులు సహకారంతో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై నర్సీపట్నంలో జరిగే రైతు ర్యాలీని విజయవంతం చేయాలని మాకవరపాలెం మండల టీడీపీ అధ్యక్షులు ఆర్‌వై.పాత్రుడు కోరారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు విఫలమ య్యాయని, కాబట్టి ఈ ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే విధంగా రైతులందరూ ఏకమై 23న నర్సీపట్నంలో జరిగే రైతు ర్యాలీలో రాజకీయాలకి అతీతంగా నియోజకవర్గంలోని రైతులందరూ పాల్గొనాలని కోరారు.

3వ రోజు నిరాహార దీక్షలో గిరిజన విలేకరుల సంఘం సంఘీభావం

విశాలాంధ్ర – పాడేరు : గత మూడు రోజులుగా స్థానిక ఐటీడీఏ వద్ద రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. స్థానిక ఐటీడీఏ పీవో గిరిజన వ్యతిరేక విధానాలను విడనాడాలని పీఓ గోపాలకృష్ణను సరెండర్ చేయాలని, పాడేరు ఐటీడీఏ వద్ద రిలే దీక్షలు మూడవ రోజుకు చేరింది. మూడవ రోజు దీక్షలలో స్థానిక గిరిజన విలేకరుల సంఘం సంఘీభావం తెలిపారు. ఈ సంద ర్భంగా సంఘ నాయకులు సూర్యరావు, రమణ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో తల్లితండ్రులు, విద్యార్థి, ప్రజా సంఘాలు, మీడియా ప్రతినిధులను అనుమతి లేదని జారీ చేసిన కాంతిలాల్ దండే సర్కిలను తక్షణమే రద్దు చేయాలని, పాడేరు ఐటీడీఏ పీవో, కాంతిలాల్ దండేకు జువైనల్ జస్టిస్ ఇచ్చిన నివేదికను బహిర్గతం చేయాలని, వారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరిచి విలువైన విద్య బోధన అందించాలని కమిషన్లకు కక్కుర్తి పడి మూడు నెలలకు డిప్యూటీ వార్డులను నియమించి ఐటీడీఏ మూడు శాతం కమిషన్లను మింగేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు సొంత నిర్ణయాలతో గిరిజన విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ గిరిజన విద్యార్థుల మరణానికి కారకులవుతున్నారని ఉద్యోగులకు వేధింపులకు గురి చేస్తున్నారని గిరిజన వ్యతిరేక విధానాలను ఉన్నత అధికారులు వీడనాడి ప్రజా ప్రయోజనాలు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మీడియా స్వేచ్ఛను హరిస్తే సహించేది లేదని వారు వాపోయారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో కన్వీనర్ కిలో ప్రభుదాస్‌లు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేయవలసినటు వంటి పాడేరు ఐటీడీఏ పీవో, గిరిజనుల పట్ల గిరిజన ప్రజా ప్రతినిధుల పట్ల గిరిజన ఉద్యోగులపై వేధింపులు హేళన చేస్తున్నటు వంటి రోణంకి గోపాలకృష్ణను తక్షణమే సరెండర్ చేయాలని, గిరిజన విద్యార్థుల వరస మరణాల పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, పాడేరు ఐటీడీఏ పీవో రోణకి గోపాలకృష్ణ వేధింపులకు కారణంగా పెదబయలు తహసీల్దార్ ఆత్మహత్యపై ప్రభుత్వం విచారణకు ఆదేశించాలని బాధ్యులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని, గిరిజన వ్యతిరేకి పాడేరు ఐటీడీఏ పీవోను సరెండర్ చేసినంత వరకు ఉద్యమం ఆపేది లేదని, వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక కో కన్వీనర్లు ముచ్చాళ లక్ష్మణరావు, చిన్నారావ్, చిట్టిబాబు, లత కుమారి, గిరిజన విలేకరుల సంఘం సభ్యులు మోహన్, సునీల్, రామచంద్ర రావు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా జగనన్న జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – దుంబ్రిగూడ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్‌ని కట్ చేసి మండల నాయకులు ప్రజా ప్రతినిధులు తీపిని పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ బాక ఈశ్వరి వైస్ ఎంపీపీ ఆనంద్ మండల అధ్యక్షుడు గోపాల్ శెట్టి సర్పంచులు వెంకట్రావు నాగేశ్వర రావు ఎంపిటిసిలు పాపారావు జయ పిఎసిఎస్ బ్యాంక్ అధ్యక్షుడు కోమల నాయుడు మండల వైసీపీ నాయకులు శ్రీరాములు సింహాచలం చిరంజీవి గణపతి నర్సింగ్ మల్లేష్ పాల్గొన్నారు.

పరవాడ : పరవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ముందుగా స్థానిక సంత బయలు వద్ద నున్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు తదితరులు పూల మాలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన కేక్‌ను కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచారు. ఈ వేడుకల్లో భాగంగా మరిడి మాంబ కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, జిల్లా కార్యదర్శి చుక్క రాము నాయుడు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షుడు చింతకాయల ముత్యాలు, నాయకులు కూండ్రపు సీతారామయ్య, పెదిశెట్టి శేఖర్, దళాయి నదియా, వెన్నెల అప్పారావు, బురద రాజు తదితరులు పాల్గొన్నారు.



నాతవరం : నాతవరం మండల కేంద్రంలో గల గ్రామ సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి 50వ జన్మదినాన్ని వైసిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పైల పోతురాజు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న దేశంలోనే ఏకైక ముఖ్య మంత్రి వైయస్.జగన్ అని కొనియాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మేనిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేసి చూపించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అటువంటి ముఖ్య మంత్రి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు పైల సునీల్, మైనం గోపి, జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స, వైసిపి సీనియకులు శెట్టి నూకరాజు, మండల మహిళా అధ్యక్షురాలు కామిరెడ్డి లక్ష్మి, నాతవరం సర్పంచ్ గొలగాణీ రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఎంపీటీసీ కరక రేణుక, వైసిపి మండల యువజన విభాగం అధ్యక్షులు బందారు నాయుడు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ యువజన విభాగం అధ్యక్షులు పోలుపర్తి శ్రీనివాసరావు, వైసిపి గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు అప్పిరెడ్డి మహేష్, ఎంపీటీసీలు, సర్పంచులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జికేవీధి: జికేవీధి మండల కేంద్రంలో బుధవారం ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలు ఘనంగాన నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ జికేవీధి అధ్యక్షులు బబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయిన కుమారి, జడ్పిటిసి శివరత్నం, జీకేవిధి ఎంపీటీసీ నాగమణి, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేవుడు మండల యూత్ అధ్యక్షుడు అరుణ్, రింతాడా సర్పంచ్ బబ్బిలి లక్ష్మి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీలేరు: ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల బిసిసెల్ అధ్యక్షుడు పిల్లా సత్యనారాయణ(బుజ్జి) ఆధ్వర్యంలో జీకేవీధి మండలం దారకొండ స్థానిక సచివాలయం–1లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నడిగొట్ల రాజు, ప్రభుత్వ వైద్యాధికారి హిమబిందు ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోగన్‌రెడ్డి రాష్ట్రంలో ఎన్నో రకాల పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. వైద్యాధికారి హిమబిందు మాట్లాడుతూ ఈరోజు ఆదివాసీల కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని అందులో భాగంగా మరమ్మత్తులకు గురైన ఆసుపత్రులను బాగుచేసి ఆసుపత్రులలో సరిపడా సిబ్బందిని నియమించి ఎంతో మేలు చేసారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అగ్రికల్చర్ శ్రీదేవి, డిఎ, వాలంటీర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



చింతపల్లి : మనసున్న మహారాజు, పేద బడుగు బలహీన మైనార్టీ వర్గాల నేత, వైకాపా అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు బుధవారం చింతపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కొరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలతల ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహ ఆవరణంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, వర్తక సంఘం నాయకుల మధ్య భారీ కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల మనిషి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు ఆలోచన చేస్తున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. భారతదేశంలోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ ముందుందని, దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. పేదరికం రూపుమాపి రాష్ట్రం అన్ని రంగాలలో త్వరితగతిన అభివృద్ధి చెందాలంటే మరో మారు వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాలను చూసి ఓర్వలేక ప్రతి పక్షాలు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అనంతరం మంగళవారం తాజంగి పంచాయతీ కేంద్రంలో జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వాలీబాల్ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన చిన్నగెడ్డ, రబ్బరు గొంది గ్రామాలకు చెందిన క్రీడాకారులకు రూ.15 వేలు, రూ.10 వేలు చొప్పున జడ్పిటిసి, ఎంపీపీ, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు చేతుల మీదుగా ప్రధానం చేశారు. అదే క్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అంజలి శనివారం, పులిగొంది, తాజంగి– 2 క్రీడాకారులకు వాలీబాల్ క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు గోపి నాయక శారద, సాగిన వెంగళరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అనంతగిరి : అనంతగిరిలో ఘనంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అనంతగిరిలో పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి ఆనంద్. ఎంపీపీ శెట్టినీలవేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీఅధ్యక్షుని జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు స్థానికులతో కలిసి ఆనంద ఉత్సాహాల మధ్య జరుపుకున్నారు.జగన్ రి నాయకత్వం వర్ధిల్లాలి, మళ్లీ ఆయనే ముఖ్యమంత్రిగా ఉండాలి అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. సుమారు 100 మంది వృద్ధులకు ఈ సందర్భంగా రగ్గులులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధర స్వామి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పాగి అప్పారావు. కోఆప్షన్ సభ్యుడు షేక్ మదీనా పీఏసీఎస్ చైర్మన్ కృష్ణమూర్తి ఎగువశోభ సర్పంచ్ సింహాద్రి పార్టీ నాయకులు రాజ్ కుమార్, రాజు శ్రీను, దురియ సన్యాసిరావు గ్రామ వాలంటీర్లు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి 30 పడకల హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నరసింహ నగర్ లో నివాసం ఉంటున్న సిహెచ్ నాగ కుమారి వైజాగ్ డిఫెన్స్ అకాడమీ లో టాలెంట్ ఎగ్జామ్ (బైపిసి) లో ఫస్ట్ వచ్చినందున బెహరా భాస్కర రావు అభినందించారు. పిదప 91వ వార్డు బుచ్చిరాజు పాలెం ఎంపీపీ స్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా ఉచితంగా ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 91 వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు జి అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, కంచర సత్తిబాబు, ఊటపల్లి గోవిందు, దేరెడ్ల సత్యనారాయణ రెడ్డి, బండారు శ్రీనివాసరావు, గొంతిటన శ్రీనివాస రావు, దవల మోహన్, అక్కిరెడ్డి నాగరాజు, కరణం కన్నారావు, బురెడ్డి గోపి, చుక్క పైడిరాజు రెడ్డి, తెలుగుల రమేష్, నాగూర్, మల్ల రామారావు, జీవి రమణ, వైట్ రాజు, మనోహర్, సురేష్, భాస్కర్ రావు, కామేష్, జగదీష్, వల్లి, అభిరాం, వర్మ, సూర్యనారాయణ, నీలాపు మహాలక్ష్మి రెడ్డి, దాసరి శ్రీను, బాలు, బి.రమేష్, భీమయ్య, ఎద్దు దేవుళ్ళు, ఆర్పీలు, వివిధ అనుబంధ సంస్థల మహిళలు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెందుర్తి : జీవీఎంసీ 94 వార్డు, నాయుడు తోట హెల్పింగ్ హాండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, వైసిపి నగర అధికార ప్రతినిధి యతి రాజుల నాగేశ్వరరావు, పార్టీ రూరల్ జిల్లా మాజీ అధ్యక్షుడు శరగడం చినప్పల నాయుడులు భారీ కేకు కత్తిరించి అభిమానులకు, నాయకులకు మహిళలకు, వృద్ధులకు పంపిణీ చేశారు. అలాగే మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని పేర్కొన్నారు. జీవీఎంసీ 95 వార్డులో స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కదిరించి నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు తినిపించుకున్నారు. 97వ వార్డులో వైసిపి ఇన్చార్జి గంట్ల లీలావతి, మెంటి మహేష్ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. పెందుర్తి తాండ్రపాపారాయ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు సందడిగా జరిగాయి. భారీ కేకు కత్తిరించి అభిమానులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాలలో వైసిపి నాయకులు బయలు పూడి భగవాన్ జైరాం, ఉప్పిలి దేవి కనకరాజు, నాగమణి, నక్క కనకరాజు, గొర్లె రామునాయుడు, కోడిగుడ్ల దేవి సాంబ, ఎల్బీ నాయుడు, గనిశెట్టి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : దేవరాపల్లిలో రైవాడ రిజర్వాయరు అతిథి గృహంవద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు శ్రీ బూడి ముత్యాల నాయుడు ఆదేశాలు మేరకు దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50 వ పుట్టిన రోజు సందర్భంగా విశాఖపట్నం రోటరీ బ్లడ్ వారి సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి దేవరాపల్లి మండల పరిషత్ అధ్యక్షులు కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు.మండల జెడ్పీటీసీ కర్రి సత్యం కార్యక్రమంలో దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బూరె బాబురావు, రాష్ట్ర వెలమ కార్పోరేషన్ డైరెక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు,మండలంలో గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, దేవరాపల్లి ప్రభుత్వ హాస్పటల్ వైద్య సిబ్బంది, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు



విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం : విశాఖ పట్నం మద్దిలపాలెం కృష్ణా కాలేజ్ రోడ్డులో వైసీపీ పార్టీ కార్యాయంలో ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్, కార్పొరేటర్లు, పార్టీ నేతల సమక్షంలో ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమానికి నగర మేయర్ శ్రీమతి గోలగాని హరి వెంకట కుమారి , విశాఖ ఎంపీ ఎం.వి.వి సత్యనారాయణ, మాజీ మంత్రి, భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ రావు (అవంతి), శాసన మండలి సభ్యులు పి రవీంద్ర బాబు, వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ , శాసన సభ్యులు తిప్పల నాగి రెడ్డి , వాసు పల్లి గణేష్ కుమార్, అన్నం రెడ్డి అదీప్ రాజ్, సమన్వయ కర్తలు కే.కే రాజు, శ్రీమతి అక్కరమాని విజయ నిర్మల, మాజీ మంత్రి పసుపులేటి బాల రాజు, మాజీ శాసన మండలి సభ్యులు డి.వి సూర్యనారాయణ రాజు, మాజీ శాసనసభ్యులు తినాల విజయ కుమార్, తిప్పల గురుమూర్తి రెడ్డి , శ్రీమతి పి వర లక్ష్మీ, శ్రీమతి అల్లా భానుమతి , నియోజకవర్గ పరిశీలకులు శరగడం చిన్న అప్పల నాయుడు, రాష్ట్ర, జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మన్లు కాయల వెంకట రెడ్డి, శ్రీమతి చొక్కకుల లక్ష్మి, కమిషన్ సభ్యులు పక్కి దివాకర్, బి కాంత్ రావు పార్టీ నాయకులు రవి రెడ్డి, ఉడా రవి, బేహార్ భాస్కర్ రావు, కోడిగుడ్ల శ్రీధర్, కంప హనొక, అల్లా శంకర రావు, ధామ సుబ్బా రావు , కాశి విశ్వనాథం, సతీష్ వర్మ , కార్పొరేటర్లు, రాష్ట్ర, జిల్లా వివిధ డైరెక్టర్లు, వార్డు పార్టీ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ మహిళా ముఖ్య నాయకులు, రాష్ట్ర, జిల్లా, వార్డు , మండలం వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యవర్గం సభ్యులకు పాల్గొన్నారు.

వైసిపి ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో

అన్ని దానాల కన్నా రక్తదానం ఎంతో ఉన్నత మైనదని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె ఉత్తర నియోజక వర్గం వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాని పురస్కరించుకొని ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు ఆధ్వర్యంలో పార్లమెంటు సభ్యులు ఎం వి వి సత్యనారాయణ, వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబుతో కలిసి రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, కేక్ కటింగ్ చేసి, నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, రాష్ట్ర పెట్రోలియం కార్పొరేషన్ చైర్మన్ చొక్కాకుల లక్ష్మి, రాష్ట్ర మారిటైం కార్పొరేషన్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకటరెడ్డి, వైయస్ఆర్సీపీ ఫ్లోర్ లీడర్ బాణాలు శ్రీనివాసరావు, కార్పొరేటర్లు అల్లు శంకర్రావు, ఉషా శ్రీ, ఆల లీలావతి, అనిల్ కుమార్ రాజు, కంప హనూక్, శశికళ, కామేశ్వరి, సారిపిల్లి గోవింద్, మాజీ హుడా చైర్మన్ రవి వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కాశీ విశ్వనాథం, పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ తూర్పు వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో...

రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా, తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి అక్కరిమని విజయనిర్మల ఆధ్వర్యంలో వైసిపి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు వానపల్లి ఈశ్వరరావు ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గం పరిధిలో 13వ వార్డులో జన నేతకు కేక్ కటింగ్ చేసి, పేద మహిళలకు చీరలు, పండ్లు, పంచుతూ సంబరాలు జరుపుకోవడం జరిగింది, ఈ కార్యక్రమం లో విశాఖ తూర్పు వైసీపీ నాయకులు, గుడపాటి విక్టర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, సత్యాల సాగరిక , బీసీ అధ్యక్షులు, బాలరాజు, ఎస్. వెంకట్, పారుపల్లి రామారావు, కోరుకొండ శంకర్, రాజు, గేదెల ఆనంద, నేమలి నాని, మహిళలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



విశాఖ దక్షిణ నియోజకవర్గం లో....

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్, 39వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జ్ కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 39వ వార్డు పరిధి లక్ష్మీ టాకీస్ జంక్షన్‌లో సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా స్వర్గీయ వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, కొల్లి సింహాచలం చేతులుమీదుగా పూల మాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వాసుపల్లి చేతులు మీదుగా సీఎం జగన్ జన్మదినోత్సవ కేక్ ను కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలకు పళ్ళు, చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు సనపల రవీంద్ర భరత్, సబీరా బేగం, ముజీఫ్ ఖాన్, తిత్తి కృష్ణ, మాధురి, రమణమ్మ, బాబ్జి, సతీష్, విజయ్, ఆది, అనిల్, సలీం, మామా తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి మండల పరిషత్ ఉపాధ్యక్షులు దత్తుడు సీతబాబురాజు ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో జరిగిన జగన్మోహన్ రెడ్డి జన్మదిన



వేడుకల్లో ఎమ్మెల్యే గొల్ల బాబురావు పాల్గొని కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి జగన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేదలకు చీరలు, స్థానిక సిహెచ్ సి లో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. కైలాసపట్నం, కే.వెంకటాపురం గ్రామాల్లో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. ఆయా కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు చింతలపూడి వెంకట రామయ్య,మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు, చిక్కాల రామారావు, ఎంపీపీ అప్పలనాయుడు. వైసిపి నాయకులు కిలాడి శ్రీనివాసరావు, కిషోర్, పైల రమేష్, పెట్ల రాంబాబు, వివిధ గ్రామాలకు చెందిన వైసిపి ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

కొమ్మాది : గ్రేటర్ విశాఖపట్టణం జోన్ 2 మధురవాడ 7వ వార్డు వార్డు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్రెడ్డి గారి 50వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా 7వ వార్డు వై.సి.పి. శ్రేణులు మధురవాడ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం జై జగన్ జైజై అంటూ నినాదాలతో కేక్ కటింగ్ చేసి ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం రోగులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 7వ వార్డు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, మహిళా అధ్యక్షురాలు చేకూరి రజని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిళ్లా సూరిబాబు, కుడితి రామారావు, జగుపిల్లి నరేష్, బెల్లపు పాపారావు, బంగారు ప్రకాష్, పోతిన శేషుబాబు, జగుపిల్లి సాయి, బి.మురళి, పసుపులేటి గోపి, పిండ్రి అప్పన్న, జ్యూస్ ప్రసాద్, బ్రిక్ శ్రీను, పాత్రుడు, శ్రీదేవి, వరలక్ష్మి, రమణమ్మ, మంగా దేవి, వి.వాసు, డాక్టర్ సూర్యనారాయణ, మరియు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రం ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ అదే విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి చేస్తున్నారని, ఆయన మరో ఇరవై ఏళ్ళు ముఖ్యమంత్రిగా కొనసాగాలని అన్నారు.

మల్కాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదినాన్ని సందర్భంగా బుధవారం విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధి 40,58,59, 60,61,62,63లో పశ్చిమ నియోజక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాలు మేరకు 40 వార్డులో సుమారు 200 మంది వృద్ధులకు వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు దుప్పట్లు పంపిణీ చేసారు. 58 వార్డు కార్పెంటర్ గులుగిందల లావణ్య మరియు వార్డ్ అధ్యక్షులు గులిగిందల కృష్ణ , 59 వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణ శ్రీ వార్డ్ అధ్యక్షులు పుర్రె సురేష్ 60వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ పివి సురేష్ 61 వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు 63వ వార్డెన్ వాడి ఇంచార్జ్ పిలక రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాలతో పాటు కొలిచావా కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

కూర్మన్నపాలెం : జీవీఎంసీ 87 వార్డు పరిధిలో వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో 87 వార్డు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాల యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ అనంతరం వృద్ధులకు పళ్ళు ,రొట్టెలు మహిళలకు చీరలు సుమారుగా 150 మందికి పంపిణీ చేశారు. సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రంలో ప్రతి పేదవాడు, జగనన్న సంక్షేమ పాలన నీడలో సుఖంగా ఉన్నారని, మరో 30 ఏళ్ళు జగనే ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలు కోరుకొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, వార్డు కార్యదర్శి ముద్దపు దామోదర్, బి.సి సెల్లు కార్యదర్శి దుగ్గపు దానప్పలు, బోండా గోవింద రాజులు, మార్పు శేషు, సిరపు పాపారావు, గాలి ఆనంద్, దాసరి అప్పారావు, డబ్బాలు సత్తిబాబు, బుల్లెట్ రమణ, సిహెచ్ అంజయ్య, దాక సత్తిబాబు, శీను రాజు, మార్పు గోవిందా, సబ్బవరపు పార్వతి, జాజు శ్రీను, గుంట్ల శ్రీను, అధిక సంఖ్యలో మహిళలు వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.